

# ఆపద్ధర్మం

'రత్న'

**ఆదర్శ దాంపత్యం** చాలా అరుదు. అదొక వరం లాంటిది. అలాంటి వరం నన్ను వరించినందుకు నే నెప్పుడూ మురిసిపోతుంటాను. మాది ప్రేమ వివాహం కాదు. మా నాన్న ఏర్పాటు చేసిన పెళ్ళి. టౌన్‌లో పెద్ద మందుల కంపెనీతోపాటు అన్ని విధాల అనుకూల వతియైన సతిని కూడా ఏరి తెచ్చి కట్టబెట్టినందుకు ఆయనకు నే నెంతో ఋణపడి ఉన్నాను.

"మీ కుత్తరం వచ్చింది ..."

సాయంత్రం ఇంటి కొచ్చిన నాకు వేడి టీ తో పాటు ఉత్తరం అందించింది.

"ఎక్కడినుండి?"

"తెలియదు. చిరునామా లేదు."

"ఏముందో చూడక పోయావా?"

నవ్వి వూరుకుంది. మా మధ్య దాపరికాలేం లేకపోయినా, నా ఉత్తరాలు తను చింపదు. ఏదైనా చెప్పదగిన విషయమైతే మీరే చెప్తారు కదా అంటుంది.

ఉత్తరం చింపి చదివాను. ఒక్క క్షణ ముండే మళ్ళీ చదివాను. చాలాసేపు ఆలోచిస్తూ అలాగే కూర్చుండి, చివరకు లలితకు ఉత్తరం అందించాను.

"చదువు."

లలిత ఉత్తరం చదువుతూంది. ప్రతి అక్షరం నా కళ్ళ ముందు కదలుతూంది.

"హరిబాబు గారికి ...

ఈ ఉత్తరం మీకు చేరుతుందో, లేదో తెలియదు. ఈ అడ్రెస్‌లో మీరు ఉంటారో, లేదో తెలియదు. ప్రయత్నించడంలో తప్పు లేదని రాస్తున్నాను. నే నిక్కడ గవర్నమెంటు హాస్పిటల్‌లో నర్సును. పెరాలిసిస్ వచ్చిన వ్యక్తిని ఎవరో హాస్పిటల్‌లో చేర్చారు. రోడ్డు మీద పడుంటే దయదలచి హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. ఆయనకు మాట పడిపోయింది. ఆయన జేబులో ఈ చిన్న కాగితం దొరికింది. దాని మీదున్న అడ్రెస్‌ను బట్టి మీకు పోస్ట్ చేస్తున్నా."

వెనుక చిన్న కాగితం ముక్క మడతలలో మాసినది పిన్ చెయ్యబడి ఉంది.

పి. హరిబాబు,
హోరియంట్ మెడికల్స్,
గుంటూరు.

"బాబూ! నా రోజులు చివరి కొచ్చాయి. నేను చేసిన పనులను బట్టి అంతా నన్ను వెలివేశారు. నా తప్పే. కాదనను. కాని, నేను ఏ క్షణంలో రాలిపోతానో తెలియదు. ఏ రోడ్డు మీదో దిక్కులేని కుక్కచావు చావడం నా కిష్టం లేదు. ఆలోచిస్తే నన్నాదరించగలవాడివి నువ్వు ఒక్కడివే కనిపిస్తున్నావు."

అది—ఆ ఉత్తరం అసం పూర్తిగా ఉంది.

బహుశా నేను కూడా ఆదరించనేమో ననే భయం, లేదా అనుమానం కావచ్చు, పూర్తి చేసి పంపలేదు.

"ఎవరాయన?" లలిత ప్రశ్నించింది.

"ఎ స్కెలిటన్ ఇన్ ద ఫేమిలీ కప్‌బోర్డ్."

"అంటే?"

"మనం కొన్ని సంబంధాలను గొప్పగా తప్పెట వేసి మరీ చాటుకుంటాం. మరి కొన్నిటిని బయట పడనీయక మరుగు పరుస్తాం. అలాంటిదే ఇది. ఆయన నా మేనమామ. ఉన్న ఆస్తి తగలేశాడు. పెళ్ళి లేదు. అందినచోటల్లా అప్పులు చేసి దేశంమీద పడ్డాడు. పరిచయస్థుల ఇళ్ళకు వెళ్ళడం, ఏవో నాలుగు మంచి మాటలు చెప్పి నమ్మించడం, చేతికందింది తీసుకొని పారిపోవడం—ఆయనకు కొన్ని బలహీనత లున్నాయి. వాటితోనే తను పోగొట్టుకున్న ఆస్తిని తిరిగి సంపాదించగలనని, దానితో తిరిగి సంఘంలో మంచి స్థానం పొందగలనని ఆయన నమ్మకం. అలా ఆశలను వెంటాడుతూ జీవితం గడిపాడు. పరిస్థితి దిగజారి మరీ అధోగతికి వచ్చేసరికి అంతా వెలివేశారు. ఒకసారి నాన్న మెడపట్టి గెంటేశాడు. నాకు జాలివేసింది. కాని నాన్న అంటే భయం. ఆయన పోయిన తర్వాత మామయ్యకోసం విచారించాను. జాడ తెలియలేదు. ఇవ్వాళ హఠాత్తుగా ఈ ఉత్తరం... ఏం చేద్దామంటావ్?"

ఆలోచించకుండా వెంటనే జవాబిచ్చింది.

"ఇక్కడకు తీసుకొద్దాం."

"ఇక్కడికా?" సంశయంగా అన్నాను.

"నేను వెళ్ళి చూసొస్తాను— డబ్బు కావాలంటే ఇచ్చి ..."

"ఆయన డబ్బు అడగలేదు. ఆదరణ కోరారు. ఇక్కడికే తీసుకొద్దాం."

లలిత మాటల్లో నిజం కాదనలేను. సరేనని ఒప్పుకున్నాను.

మామయ్యను తీసుకొచ్చి ఇక్కడే హాస్పిటల్‌లో చేర్పించాను. నెల రోజులు ఆస్పత్రిలో ఉన్నా మార్పు లేదు. ఎడం చెయ్యి కొద్దిగా ఎత్తగలడు. అంతే. కాళ్ళు, చేతులు పూర్తిగా పడిపోయాయి. నోట మాట లేదు ... ఆ ... ఆ ... ఆ అని ఏదో చెప్పాలనే తపాతప. మామయ్యను ఇంటికి తీసుకొచ్చాక, లలితలో కొత్తగా నేను ఆర్ద్రత, కరుణ చూడగలుగుతున్నాను. తనకేమీ కాని ఆ వ్యక్తిపై ఆమె కుమ్మరించే ప్రేమ నన్నాశ్చర్యపరచేది.

రోజులు, నెలలు గడుస్తున్నాయి.

మామయ్య స్థితిలో మార్పు లేదు.

మామయ్య సేవల్లో లలిత అలిసి

ఆంధ్రుల అభిమాన రచయిత్రి

## కుమారి ఆర్. సంధ్యాదేవి

తన అభిమాన పాఠకులకు సమర్పించు డైరెక్టు నవలలు

| | |
|---|---|
| హృదయ రాణి | రు. 12-50 |
| హిమబిందు | రు. 12-00 |
| రత్నాల రథం | రు. 12-50 |

అడ్డదిడ్డమైన తమ కుటుంబ పరిస్థితుల్ని చక్కదిద్దాలనుకునే గృహిణులు, బాగుపడాలనుకునే పురుషులు చదివి తీరవలసిన కుటుంబగాథ....

## శ్రీమతి మాలతీచందూర్ నవల

| | |
|---|---|
| ఓ మనిషి కథ | రు. 16-00 |

మధ్యతరగతి కుటుంబాలలోని ఈనాటి ఆడపిల్లల అవస్థలను అతి నాజూకైన తన కథా కథనంతో తీర్చిదిద్దిన....

## బద్దెపూడి సుధారాణి నవలలు

| | |
|---|---|
| ప్రేమే నేరమౌనా | రు. 12-00 |
| వాసంతి | రు. 11-00 |

ఇంకా....

ప్రసిద్ధ హిందీ రచయిత

## శ్రీ గుల్షన్ నందా నవల

| | |
|---|---|
| సాయం సంధ్య | రు. 12-00 |

ఉత్తమ కన్నడ రచయిత

## శ్రీ బీ. చి. నవలలు

| | |
|---|---|
| బ్రహ్మచారి కొడుకు | రు. 11-00 |
| వెండి లేఖలు | రు. 13-00 |

## సామవేదుల గీతారాణి నవల

| | |
|---|---|
| డాక్టర్ వేణు | రు. 16-00 |

## కోగంటి విజయలక్ష్మి సెల్వరాజ్ నవల

| | |
|---|---|
| చక్రబంధం | రు. 13-00 |

అన్ని పుస్తకాల షాపులలోనూ దొరుకుతవి. లేదా మీకు కావలసిన పుస్తకాల ధరలో ఒక రూపాయి తగ్గించి M.O. పంపండి. ఆ రూపాయికి V.P.P. లో పంపుతాం.

## క్వాలిటీ పబ్లిషర్స్,

రామమందిరం వీధి. విజయవాడ-2.


పోతుంది. 'నర్సును ఏర్పాటు చేస్తాను, నువ్వు విశ్రాంతి తీసుకో—ఒట్టి మనిషివి కూడా కాదు' అని ఎంత చెప్పినా వినదు. చివరకు విసిగి వాళ్ళ తల్లి తండ్రులకు ఉత్తరం రాశాను. నెలలు నిండక పోయినా, బలవంతం చేసి లలితను తీసుకువెళ్ళారు.

నౌకరు — నేను...

సాయంత్రం పెందరాళే ఇంటికి చేరి మామయ్య గదిలో కూర్చుంటాను.

ఆయన అలాగే మంచంలో కదల కుండా, జాలిగా ...

నేనేదో మాట్లాడతాను — గడిచిన దినాలను గురించి, ఆయనతో చిన్నప్పటి నా పరిచయాన్ని గురించి.

అప్పుడప్పుడు ఆయన కళ్ళలో వెలుగు. అది అంతలోకే మాయమై పోయేది. నల్లటి పొరలు ముఖం మీద కప్పివేసేవి వెంటనే.

ఎంతో శ్రద్ధ తీసుకుని శుభ్రం చేసినా బెడ్ సోర్స్. ఆయనను జాగ్రత్తగా కూర్చోబెట్టేవాడిని. పుళ్ళకు మందు రాసేవాడిని.

ఆయన నన్ను కళ్ళతో వారించేవాడు.

లలిత వెళ్ళిపోయి పదిహేను రోజులయ్యాయి. ఏదో పుస్తకం చదువుతూ చాలా రాత్రివరకు నిద్ర పోలేదు.

మామయ్య గదిలోనుండి శబ్దం ... మూలుగు ... ఆయ నింకా నిద్ర పోలేదా? ఏమైనా కావాలా ... నౌకరు తలుపు పక్కనే పడుకున్నాడే!

లేచి వెళ్ళాను వాడు మొద్దునిద్ర పోతున్నాడు.

గదిలోకి వెళ్ళాను. గుప్పుమని వాసన. లైట్ వేశాను. అసహనంగా అటు, ఇటు కొట్టుకుంటున్నాడాయన.

బెడ్‌షీటంతా అసహ్యంగా తయారైంది.

అసహాయతకు ఆయన కళ్ళలో ఉబికిన నీళ్ళు...

బయటకు వెళ్ళి నౌకర్ని లేపాను. వాడి ముఖంలో అసహ్యాన్ని నేను గమనించక పోలేదు.

ఇద్దరం నెమ్మదిగా ఆయన్ను లేపి బెడ్‌షీట్ మార్చాము. నెమ్మదిగా శుభ్రం చేసి పడుకోబెట్టాము. తర్వాత చాలాసేపు నేను ఆయన ప్రక్కనే కూర్చున్నాను.

నిద్రపొమ్మని చెప్పాను.

మళ్ళీ నీళ్ళు నిలిచాయి కళ్ళలో. టవల్‌తో తుడిచాను.

ఎంతకాలం నాకీ శిక్ష? అనే ప్రశ్న ఆయన కళ్ళలో.

మరునాడు డాక్టర్ని అదే అడిగాను...

''ఎంతకాలం ... ఏం చెప్పలేం ... క్రమంగా తగ్గొచ్చు. కాని ఆశ తక్కువ. చివరిదాకా అలాగే ఉండొచ్చు. ఎన్నాళ్ళో చెప్పలేం. రెండేళ్ళు, మూడేళ్ళు, నాలుగేళ్ళు ఉన్నవా ళ్ళున్నారు. ఉన్నన్నాళ్ళు జాగ్రత్తగా చూసుకోవడమే.''

మరునాటి నుండి నేను కూడా ఆయన గదిలోనే పడక వేశాను.

చాలా రాత్రిదాకా ఏదో చదివి, ఆయనకు వినిపిస్తూ గడిపేవాడిని.

ఆయన నిద్రపోయిన తర్వాత ఎంత కాల మిలా? ఈ బ్రతుకువల్ల ప్రయోజనం ఏమిటి? ఒకరి మీద ఆధారపడవలసి వచ్చినందుకు తనను తను అసహ్యించుకుంటూ, తనమీద తను జాలి పడుతూ ఆయన అంతరాత్మ ఎంత క్షోభిస్తుందో!

చైతన్యహీనమైన ఆ కట్టెలో బంధించబడిన ఆ ప్రాణికి విముక్తి ఎప్పుడు? ఇంకా ... ఇంకా... ఆ నిస్తేజ దినాలు గడపడం ఎందుకు?

ఇలా సాగేవి నా ఆలోచనలు.

ఆయన కళ్ళలోకి చూసినప్పుడల్లా విముక్తికై తపించే పంజరంలోని పక్షి— దాని రెక్కల టపటప — నా కగుపించేది.

మే మెవరిమైనా వచ్చేదాకా తనను నిగ్రహించుకోలేక మంచం మీద విసర్జించి నప్పుడు సిగ్గుతో కుమిలిపోయేవాడు. అభిమానంతో ఏడ్చేవాడు. రోజులు గడుస్తున్నాయి. రేపటి మీద ఆశ లేదు. నేడు సుఖం లేదు. నేడు గడపడంలో, రేపుకై చూడడంలో అర్థం లేదు. ఆయన బాధ, వ్యథ, క్షోభ, నిస్సహాయత నాలో మార్పు తెస్తుంది.

ఆయనకు విముక్తి లేదా? ... ఉంది ... ఇది పాపం ... ఏది పుణ్యం? ...

బాటిల్ లోని లిక్విడ్ సిరింజిలోకి ఎక్కిస్తున్న నా చేయి వణికింది. ఎప్పుడో చదివిన ఆ వ్యాసం నా కళ్ళ ముందు మెదలింది.

''మెర్సీ కిల్లింగ్.''

అవును ...

జీవిత మొక శాపమైన వాళ్ళకు మృత్యువే వరం.

నన్ను నమ్మి చూస్తున్న ఆ కళ్ళు— వాటిలో బంధించబడి రెక్కలు కొట్టుకునే ఆ ఆత్మకు స్వేచ్ఛ!

''నన్ను మన్నించు, మామయ్యా!''

పాయిజన్ ఇంజక్ట్ చేస్తున్న నా చేతిపై నా కళ్ళ నుండి జారి పడే నీటి బిందువుల వెచ్చదనం.

ఆయనకు విముక్తి ... బాధలనుండి, భారాల నుండి ...

అవును అది...ఆయన కోరుకునేది.

అవునా? — అవుననే నా నమ్మకం.

ఆ తర్వాత చాల రోజుల వరకూ తప్పుచేశానా, ఒప్పుచేశానా? అనే విచక్షణ నాలో.

నాది మొదటినుండి హేతుబద్ధమైన జీవితం. మతంమీద, దైవం మీద నమ్మకం లేని హేతువాద ధోరణి.

అయినా నాలో ప్రవహించే రక్తంలో, నేను తిరిగే సంఘంలో తరతరాలుగా నాటుకు పోయిన సంప్రదాయపు, సంస్కారపు నీడలు నా ఆలోచనలను కప్పి, నా మనసును గిజిబిజి చేస్తూ — నేను చేసింది ఒప్పు, ఇలా చెయ్యడం తప్పు కాదని నన్ను నేను సమర్థించు కోవడానికి కాగితం, కలం తీసుకుని కూర్చుంటే పెద్ద వ్యాసం తయారయింది.

''కారుణ్యంతో మరణం'' అని దాన్ని పత్రికకు పంపాను.

అచ్చయింది. పెద్ద దుమారం చెలరేగింది. విమర్శలు... ప్రశంసలు.

నా జీవితంలో చాలా పెద్ద మార్పొచ్చింది. పూర్తిగా ఈ సమస్యలో కూరుకు పోయాను. వ్యాపారాన్ని గుమాస్తాలకు వదిలేశాను.

అదే సమస్య మీద వ్యాసాల పరంపర. పత్రిక లన్నింటిలో ప్రచురించ బడ్డాయి.

నా అభిప్రాయాలు స్థూలంగా ఇవి:

''గౌరవంగా మరణించాలని కోరుకోవడం నేరం కాదు. తన జీవితం ఇక గౌరవంగా సాగదు, తనొకరికి బరువు అని తలచినప్పుడు మరణించడానికి ఆ వ్యక్తికి హక్కు ఉండాలి. జీవించడాని కెలా హక్కు ఉంటుందో, మరణించడానికి అలాగే—వయసు మీరి బతుకిక చాలు అనుకున్న వృద్ధులు, నయంకాని జబ్బుతో బాధాతప్త జీవితం సాగించే వాళ్ళు, కదలలేక మెదలలేక మంచాన పడి తీసుకునే వాళ్ళు—కోరుకుంటే మృత్యువును ప్రసాదించడం కరుణతో కూడిన పని.''

నా వాదనకు బలంగా విదేశాలలో ప్రకటించా లనుకుంటున్న ''సులభమైన ఆత్మహత్యా మార్గాలు'' అనే పుస్తకాన్ని ఉదహరించాను.

ఇలా పత్రికల్లో చర్చ సాగుతున్న సమయంలో, పక్క రాష్ట్రం నుండి ఒక ఉత్తరం వచ్చింది. అది ఆవేదనతో ఒక తండ్రి రాసిన లేఖ. తన కొడుకు ఒక ప్రమాదంలో మెదడుకు దెబ్బ తగిలి స్పృహలేని స్థితిలో రెండేళ్ళ నుండి ఆస్పత్రిలో ఉన్నాడనీ, డాక్టర్లు ఆశ వదిలారనీ, అతని బాధ చూడ లేకుండా ఉన్నాననీ, అతనికి విముక్తి ప్రసాదించమని డాక్టరను ప్రాధేయపడితే వాళ్ళు వినరని రాశాడు.

వెంటనే అక్కడికి వెళ్ళాను. ఆయన్ను కలిశాను. స్పృహ వచ్చే ఆశలేని కొడుకును చూశాను. డాక్టర్లతో మాట్లాడాను.

చివరికి ఆ తండ్రి, నేను కలిసి నిర్ణయించుకుని, కోర్టుకు విన్నవించు కున్నాం—అతనికి మరణం కరుణతో మన మిచ్చే వరమని.

కేసు చాలాకాలం సాగింది.

కోర్టులో ఓడిపోయాం. సుప్రీం కోర్టుకు వెళ్ళాం. అక్కడకూడా ఓడి పోయాం. చాలా డబ్బు ఖర్చు చేశాను. నా కాలమంతా వినియోగించాను.

కేసు దేశమంతా సంచలనం రేపింది.

హఠాత్తుగా నాఖ్యాతి పెరిగిపోయింది. ఉపన్యాసాలు, ఇంటర్వ్యూలు, వ్యాసాలు క్షణం తీరికలేని సాంఘిక సంస్కర్త నయ్యాను.

కేసు ఓడిపోయినా, సమస్యకు ప్రాధాన్యం పెరిగి, ప్రజల్లో విచక్షణ కలిగినందుకు నాకు కొంచెం తృప్తి. చెప్పడం మరిచాను.

లలిత బాబును ఎత్తుకుని ఇంటికి వచ్చింది.

నా పోకడ ఆమెకు అర్థం కావడం లేదు.

నా ఆలోచనలు ఆమెకు రుచించడం లేదు.

చిన్నచిన్న వాదనలు చెలరేగుతున్నాయి.

నేను ఇంటి పట్టున ఉండటమే అరుదయింది.

''మీరు చేస్తున్న ప్రచారం మంచిది కాదు, మానుకో''మని ప్రాధేయ పడేది. మంచిదేనని నేను వాదించే వాడిని. కాని ఆమెకు తృప్తి కలిగేది కాదు. నాకు మిత్రులు, అనుయాయులు, శిష్యులు దేశం మొత్తంమీద చాలా మంది తయారయ్యారు—వయోభేదం, వృత్తి తేడా, ఆస్తి, విద్య, అంతస్తుల భేదం లేకుండా, నాకు తెలియకుండా నన్ననుస రించే వాళ్ళూ ఉన్నారని తరవాత తెలిసింది. అలాంటి వారిలో రామయ్యగా రొకరు. ఆయనకు ఎనభై ఏళ్ళు. బాధ్యత లన్నీ నిర్వర్తించాడు. భార్య పోయింది. ఇంక తనెందుకు—తన నిండు జీవితం ఎండిపోయింది. ఇంక ఈ ఒట్టిపాత్ర ఎందుకు? అనుకుని ఆత్మ


# ఇది మీకు చాలా ఉపయోగం

మీ నిత్యవ్యవహారాలకు 'వ్యవహారదర్శిని' అనే తెలుగుపుస్తకం మీకుచాలా ఉపయోగం. అందులో ఏదైనా ఆస్తి కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనా ఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే, దేనికెవరివద్ద ఎలాంటి లైసెన్సు తీసుకోవాలి, వివిధ జాతుల వివాహ విడాకుల నిబంధనలు, స్త్రీపురుషుల ఆస్తి హక్కులు ఎవరితోనైనా ప్రమాదం రాబోతుంటే, పోలీసురక్షణకు ఎవరికెలా వ్రాయాలి, ప్రభుత్వ ఉచిత యిండ్ల స్థలాలు పొందటానికి ఎవరికెలా ధరఖాస్తు వ్రాసి పంపుకోవాలి, నోట్లు దస్తావేజులు, ఒప్పందాల పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలు ఎలా వ్రాయాలి. వాటి వివిధ నమూనాలు, అనేక చట్టాల వివరాలు, ఇలాంటివెన్నో మీకుపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి. 300 పేజీల పుస్తకం. ధర రూ॥ 12. పోస్టు ఖర్చులదనం. దేశసేవ ప్రచురణలు, 2. ఇందిరానగరు, వెంగలరావునగరు టాంకు సమీపాన, హైదరాబాదు-890 కు ఉత్తరం వ్రాసి మీ ఉపయోగానికో పుస్తకం వి.పి. పోష్టుద్వారా వీలయినంత త్వరగా పొందండి



RAMTIRTH BRAHMI OIL

SPECIAL No. 1 REGISTERED

AYURVEDIC MEDICINE

Manufactured from many Ayurvedic herbs is best for sound sleep, dandruff, lovely hair and body massage.



SHRI RAMTIRTH YOGASHRAM

Dadar (C. Rly.), Bombay-400 014.

Phone: 463209.

హత్య చేసుకున్నాడు. నా అభిప్రాయాలతో ప్రభావితుడయ్యాడని, తను జీవితం సాగించడం అర్థ రహిత మను కున్నాడని పత్రికలకు బహిరంగ లేఖ రాసి, మరీ మరణించాడు.

మళ్ళీ నా మీద పెద్ద దుమారం చెలరేగింది.

బయట విమర్శల కన్న లలిత సమస్య పెద్దదయింది. క్రమంగా మా మధ్య ఎంత పెద్ద అగాధం ఏర్పడిందో ఈ సంఘటన తరవాత పెద్ద గొడవ జరిగి మేమిద్దరం విడిపోవడానికి దారి తీసింది.

"మీరు చేస్తున్న అర్థంలేని ప్రచారం ఎన్నిఅనర్థాలకు దారితీస్తుందో చూశారా? ప్లీజ్, ఇకనైనా మానుకోండి. జీవిత మంటే యాంత్రిక ప్రక్రియ కాదు. మానవుడు యంత్రమూ కాదు, చెడి పోయిన తరవాత పారేయడానికి. ఈ భూమికి ఏ ప్రాణి బరువు కాదు. దేని విధి, కర్తవ్యం దానికి నిర్దేశించబడి ఉంటుంది. వయసొచ్చిన వాళ్ళు బరువు కాదు సంఘానికి. పండిన జీవితంలో ఎంత అనుభవసారం, ఎన్ని భావాలు,ఆలోచనలు, ఎంత అమూల్యమైన జిజ్ఞాస! అలసిన దేహం పెంచే నిరాశ మృత్యువుకు ఆహ్వానం కాకూడదు."

ఇలా సాగింది ఆమె వాదన. నా మాట లామె చెవి కెక్కలేదు. వాగ్వివాదం పెరిగింది.

నేను మానవత్వం మరిచిన మనిషి నంది. ఏదో విపరీత భావానికి లొంగి నే నాచరించ లేనిది, ఆచరించే ధైర్యం లేనిది ప్రజల మీద రుద్ది, వాళ్ళను తప్పుదారి పట్టిస్తున్నా నంది. కేవలం పేరు కోసం, పేపర్లో ఫొటోల కోసం విపరీత భావాన్ని సృష్టించి, దానికి బానిసనై పోయానంది.

నా క్కోపం వచ్చింది. నా అభిప్రాయం విపరీతం కాదు. నే నాచరించ లేనిది నే నెప్పుడూ చెప్పను. మానవుకు బాధలనుండి విముక్తి ప్రసాదించింది నేనేనని చెప్పాను.

ఆమె మ్రాన్పడిపోయింది. ఆమె చూపుల్లో భయం, ఏహ్యభావం, బాధ, క్రోధం. అంతవరకు మమ్మల్ని కలిపి ఉంచిన ప్రేమబంధం దగ్ధమై పోయింది, ఆ హృదయంలో రగిలిన ద్వేషాగ్ని జ్వాలకు. "నువ్వు హంతకుడివి" అంది.

బాబును తీసుకుని వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళిపోయినందుకుబాధపడ్డాను. నెమ్మదిగా తనే తిరిగి వస్తుందిలే అనుకున్నాను. అలా వెళ్ళిన రెండు నెలలకు ఆమె మరణవార్త అందింది. సాధారణ జ్వరం. నాలుగు రోజుల తరవాత మరణించింది. ఎందుకు? నాపై ప్రేమ, అనురాగం, తన జీవితం అనుకున్నమనిషి, నే నందు కున్నాడని .తెలుసుకుని తన మనుగడ అనవసర మనుకుందా? నాకు తెలియదు. కాని, నా కిది మాత్రం తెలుసు.

ఆమెతోపాటు నాలో ఏ మూలనో ఇంకొంచెం మిగిలిన ఆర్ద్రతకూడా ఇంకిపోయింది.

నే నిప్పుడు పూర్తిగా హేతువాదిని. ప్రేమ, అనురాగం, జాలి, కరుణ— ఇవన్నీ అర్థం లేని బలహీనతలు. మనిషి అనేవాడు జీవ పరిణామంలో సహజంగా ఉద్భవించిన జంతువు. అతనికీ, మిగతా ప్రాణులకు భేదం విచక్షణ, వికసించిన మేధ. ఆ మేధను వినియోగించుకుంటే క్రమంగా మనిషి తన పరిణామంలో అంధయుగాల నుండి సంతరించుకున్న అనవసర అనుభూతు లన్నింటిని వదిలేస్తే మనిషి ఇతర జీవుల్ని ఎలా ఉపయోగించుకుంటున్నాడో, అలాగే తోటిమనిషి పట్లకూడా సెంటిమెంట్స్‌కు లొంగని హేతుబద్ధ వైఖరిని ప్రదర్శించాలని నా భావన.

నేను ఎన్నుకున్న మార్గంలో చాలా దూరం ప్రయాణం చేశాను. నా ఆలోచనా సంథాను నా కొడుకు రఘుకుకూడా అలవాటు చేశాను. కాని నే నతని పట్ల నిరాశకే గురయ్యానని చెప్పాలి. చెడు అలవాట్లు, డబ్బు మీద విపరీతమైన కాంక్ష.

నా యాభై రెండవ జన్మదినం రేపనగా, రాష్ట్ర రాజధాని నుండి వస్తూ కారు ప్రమాదానికి గురయ్యాను.

నేను ఆశయాల వెంట పరుగిడే రోజులు పోయాయి.

దేశం నలు మూలలా ఉపన్యసిస్తూ ప్రయాణం చేసే అవకాశ మిక లేదు.

నేను ఇక నడవలేను.

నా రెండు కాళ్ళు పూర్తిగా తెగి పోయాయి. ఒక చెయ్యి పోయింది.

నే నిప్పుడు మంచానికే అంకితం.

రోజూ డాక్టర్ వచ్చి వెళుతున్నాడు.

రఘు ఇంటి పట్టునే ఉండి నాకు సేవలు చేస్తున్నాడు.

గది కిటికీ గుండా వచ్చి పరుచుకుని, నన్ను పలకరించే సూర్యకిరణాలు వెనుకటి దినాల వెచ్చటి వెలుగులో నన్ను కమ్ము వేస్తున్నాయి.







నన్ను చూడడానికి చాలా మంది వస్తుంటారు.

వాళ్ళ కళ్ళలోను, రఘు కళ్ళలోను: ఏదో ప్రశ్న— నన్ను ఏదో అడగాలని కాని అడగలేక పోతున్నారు.

కాని నాకు తెలుసు అది.

నిరుపయోగకరమైన నీ నుండి ఈ లోకానికి విముక్తి ఎప్పుడు?

ఒకరికి భారమైన నువ్వెందు కింక?

నువ్వెన్నుకున్న మార్గంలో చివరి మలుపిది. తిరగవేం? ఆగావేం?

రఘును పిలిచా నొక రోజు.

వారం గడువు. వచ్చే ఆదివారం ఆ మలుపు తిరుగుతాను. కదలలేని ఈ పంజరం నుండి నేను విముక్తి పొందుతా నన్నాను.

అతను వారించ లేదని నాలో కొద్దిగా నిరాశ.

అతని కళ్ళలో నా సంపద మీద ఆశ, నాలో జుగుప్సను నింపుతూ.

"అవున్నాన్నా. మిమ్మల్ని చూసి లోకం నవ్వుతూంది. ఆశయాలు వల్లించడాని కేనా? ఇంక ఎందు కింత ఆశ ప్రాణం మీద అంటున్నది'' అన్నాడు.

వారం రోజులు. ఏడు రోజుల గడువు.

రోజూ నన్నొచ్చి పలకరించే వెలుగు కిరణాలు ఆ వారం రోజుల తర్వాత నా కేమవుతాయి.

ఆరు రోజులు ...

రోజు నా ఎదురుగా కిటికీ చువ్వల కల్లుకున్న సన్నజాజి తీగ పరిమళం నన్ను ఉక్కిరిబిక్కిరి చెయ్యదు— తర్వాత ...

అయిదు రోజులు ...!

కిటికీ చువ్వల మీద వాలి తియ్యగా పలకరించే రంగుల పిట్ట తన మెరుపు ఈకలతో నన్నలరించదా?

నాలుగు రోజులు ...!


గత మెంత అందంగా ఉంది... వెనుకకు చెయి చాపి అందుకోలేని గాజు పలక వంటి కాలం కట్టిన పారదర్శకపు తెరగుండా...

మూడు రోజులు ...

ఎంత వద్దనుకున్నా నిరుపయోగ మైన ఈ స్తబ్ద జీవితం—ఏది స్తబ్దత? అవయవాలు పడిపోయినంత మాత్రాన నా మనసులో అనుభూతుల ఆనందపు వెల్లువకు గట్టు పడలేదే!

రెండు రోజులు ...

లలిత ఎంత బాగా అర్థం చేసుకుంది జీవితాన్ని! నేను నిజంగా హంతకుణ్ణి! మామయ్య ఎంత నమ్మకంగా చెయ్యం దించాడు! విషం ఇంజక్ట్ చేశను. నేను చెయ్యబోయే పని తెలిస్తే ఆపే వాడా?




ఈ ఒక్క రోజు ...!

ఎంతో మందిని ఉరితీసిన వ్యక్తి, తను ఉరికంబం ఎక్కబోయే ముందు ఎంత కొట్టుకుంటాడు?

ఈ రోజు ...

నా స్నేహితులు, వెలుగు రేఖ లింక రాకముందే ...

రఘు ప్రత్యక్షం.

నే నన్నాను—

"రఘూ, నే నింకా బ్రతకాలి. బ్రతుకుతాను. జీవితం జీవించడానికే నని ఇప్పుడు తెలుసుకున్నాను. నిరాశలోనైనా, బాధలోనైనా, భారాలలోనైనా, రోగాలలోనైనా జీవితం మృత్యువుకు లొంగదు. వాళ్ళేదో బాధపడుతున్నారని, వాళ్ళకు విముక్తి కావాలనే తపన, స్వార్థం— మనలో అట్టడుగున ఉన్న స్వార్థం వేసే వెర్రి తలలు. వాళ్ళ బరువును దించు కోవాలనే మన కాంక్ష—అంతే.''

రఘు మాట్లాడలేదు.

అతని చేతిలో సిరింజి! బాటిల్‌లోని పాయిజన్ అందులోకి చేరుతోంది!

రఘు నా దగ్గరి కొచ్చాడు.

"కాదు, డాడీ! మీ ఆశయాలకోసం కాకపోయినా, లోకంకోసం కాక పోయినా, నా కోసమైనా మీరు చావాలి. చాలాకాలం నుండి వేచి ఉన్నా ఈ క్షణం కోసం. పిరికితనంతో మీరు వెనుకంజ వేసినా, నేను వెయ్యను.''

నన్ను సమీపిస్తున్నా డతను...

"ఇది హత్య. నన్నొదులు ... ప్లీజ్.''

"అనెవ రన్నారు, డాడీ! దీ సీజ సింప్లీ మెర్సీ కిల్లింగ్. ది గ్రేట్ రేషనలిస్ట్ హరిబాబూ ఈజ్ టేకింగ్ హిజ్ వోన్ మెడిసిన్... దట్సాల్!'' ఇది మీరు నిర్ణయించిన చికిత్సే!''

"నో — వద్దు.''

బిగ్గరగా అరిచాను.

ఎంత హీనదశలోనైనా, ఎంత నిరుపయోగ మనుకున్న ప్రాణి అయినా, ఎంత నిరాశలో క్రుంగే జీవి అయినా ఆఖరు క్షణంలో మృత్యువుతో ఎలా పోరాడుతుందో అర్థమైంది నా కప్పుడు.

"నో — ప్లీజ్!'' బిగ్గరగా—ఇంకా బిగ్గరగా అరుస్తున్నాను.

"ఏమైందండీ ... ఏమైంది?''

ఎవరో కుదుపుతున్నారు.

ఎవరు ... లలిత ...

లలితా— ప్లీజ్! వాడిని పొమ్మను!''

"ఎవరండీ —''

"మన అబ్బాయి.''

"మన అబ్బాయా? మీకేమైనా మతి పోయిందా! ముందు లేచి కూర్చుని ఈ మంచినీళ్ళు తాగండి.''

కల ... పీడకల ...

లేచి కూర్చున్నాను.

పూర్తిగా కల కూడా కాదు.

"ఏం లేదు, లలితా. పడుకో. ఒక్క క్షణం బయట తిరిగొస్తాను. తల నాదుగా ఉంది'' అన్నాను.

అలసిపోయి ఉన్న లలిత తక్షణం నిద్రపోయింది.

వెళ్ళి డ్రాయింగ్ రూమ్‌లో భద్రంగా సొరుగులో దాచిన పాయిజన్ బాటిల్ తీసి గోడకు వేసి విసిరి కొట్టాను. అది పగిలి, అక్కడ ఏర్పడిన మరక, క్రిందకు బొట్లుగా కారే ద్రవం నా మనసుకు శాంతి నిచ్చాయి.

చాలాసేపు కూర్చుని మామయ్య గదిలోకి వెళ్ళాను.

అయన అప్పుడే మేల్కొన్న ట్లున్నాడు. లైట్ వేశాను. కిటికీ వైపు తల సంకించాడు. కిటికీ తలుపులు తీశాను.

వేకువ ... వెలుగు కిరణాలు చీకటి గర్భాన్ని చీల్చుకుని అప్పుడే అడుగిడు తున్నాయి లోకంలోకి. వాటికి స్వాగతం పలుకుతూ, మరొక రోజు తనకు వాటి స్నేహంతో గడవగల దన్న తృప్తితో జీవం వికసించిన మామయ్య కళ్ళలోకి నేను చేయబోయిన పని తలుచుకుని, పశ్చాత్తాపంతో చూడలేక, తల వాల్చాను. *

